క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రావికమతం: దొండపూడి ఫీడర్ పరిధిలో ఉన్న గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేష్‌బాబు బుధవారం తెలిపారు. లైన్ అప్‌గ్రేడేషన్, మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాయితీపై మిశ్రమ దాణా పంపిణీ

రోలుగుంట: ఐదవ విడత పశుదాణా పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక పశువైద్య కేంద్రంలో పశువైద్యాధికారి నూకేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ పాడిరైతులకోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ దాణా వినియోగం వల్ల పాల ఉత్పత్తి, వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు, పునరుత్పాదక సామర్థ్యం వృద్ధి చెందుతుందన్నారు. రైతులకు పంపిణీ చేసేందుకు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సుమారు 21 వేల కిలోల మిశ్రమదాణాను అందుబాటులో ఉంచినట్టు చెప్పారు.

కోడిపందాలు, పేకాట ఆడితే చర్యలు

రావికమతం: సంక్రాంతి పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే ఆకతాయిలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందాలు, జూదానికి దూరంగా ఉండాలన్నారు.

తీర్థాలకు అనుమతులు తప్పనిసరి

దేవరాపల్లి: తీర్థాలు, పండగలకు పోలీసుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కె.కోటపాడు సీఐ ఎస్.తాతారావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తీర్థాల్లో కోడిపందాలు, బల్లాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నాతవరం: సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో కేఎస్ఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంటు ఏర్పాటు చేశారు.ఈ పోటీల్లో 25జట్లు పాల్గొంటున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ ఎంపీపీ నేతల విజయకుమార్, నాతవరం ఉపసర్పంచ్ కరక అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల పోతురాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు అపిరెడ్డి మాణిక్యం, బంగారు సూరిబాబు, యూత్ సభ్యులు శెట్టి లోవ, అంకంరెడ్డి శివ, శెట్టి నానాజీ ఇట్టంశెట్టి అప్పలనాయుడు క్రీడాకారులు పాల్గొన్నారు.

ధాన్యం విక్రయించిన 21 రోజుల్లోగా చెల్లింపులు

దేవరాపల్లి: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన 21 రోజుల్లో చెల్లింపులు జరుగుతాయని జెడ్పీటీసీ కర్రి సత్యం తెలిపారు. వేచలంలో బుధవారం వ్యవసాయశాఖ, కోఆపరేటివ్ సిబ్బందితో కలిసి పొలాల్లో రైతుల నుంచి ధాన్యం శాంపిల్స్ సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారులను మోసపోకుండా భరోసాల ద్వారా విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల పీఏసీఎస్ సీఈవో రుత్తల వెంకటరావు, వేచలం ఆర్‌బీకే అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్. వెంకటలక్ష్మి తదితర్లు పాల్గొన్నారు.

సమగ్ర కార్యాచరణతో మున్సిపాలిటీ అభివృద్ధి



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఆదిలక్ష్మి

నర్సీపట్నం: సమగ్ర కార్యాచరణతో మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి తెలిపారు. మున్సిపాలిటీలోని 2,6,9 వార్డుల్లో రూ.20.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పారిశుద్ధ్యం, రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని కౌన్సిలర్ సౌజన్య చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన చైర్‌పర్సన్ ఇకపై శానిటేషన్ విషయంలో ఫిర్యాదు వస్తే సహించేది లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను హెచ్చరించారు.కౌన్సిలర్లు యాదగిరి మణి, సిరసపల్లి నాని, 9వ వార్డు ఇన్‌చార్జి శ్రీనివాస్, మున్సిపల్ ఏఈరవి పాల్గొన్నారు.



వెంకునాయుడుపేట ఎంపీపీ స్కూల్‌లో వివిధ వేషధారణల్లో చిన్నారులు



అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో హరిదాసు, డూడూ బసవన్నలతో విద్యార్థినులు



కోలాటంలో పాల్గొన్న చిన్నారులు



నాతవరం హైస్కూల్‌లో భోగి మంట

సంక్రాంతి సందడి



యరకన్నపాలెం పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ రాజేశ్వరి

విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. పండగ విశిష్టతను కళ్లకు కట్టినట్టు చూపారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు విన్యాసాలు, భోగి మంటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు, కోలాటం, సంప్రదాయ వస్త్రధారణ ఆకట్టుకుంది.



గాంధీ గ్రామం ప్రభుత్వం పాఠశాలలో భోగి మంట

నర్సీపట్నం: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల్లో బుధవారం ముందుస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి వెంకునాయుడుపేట ఎంపీపీ స్కూల్, మండలంలో యరకన్నపాలెం ఎంపీపీ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు జరిపారు.యరకన్నపాలెం ప్రభుత్వ పాఠశాల్లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సంబంరాల్లో యరకన్నపాలెం సర్పంచ్ నారాయణమ్మ, వైస్ సర్పంచ్ సుర్ల శేఖర్, హెచ్‌ఎం వరప్రసాద్, వెంకునాయుడుపేట పాఠశాలలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.గోపీనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవంతిలో..

మాకవరపాలెం: అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, డూడూబసవన్నలు, చిన్నారుల కోలాటాలతో కళాశాల ప్రాంగణమంతా సందడిగా మారింది. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థినులు ఉత్సాహంతో ముగ్గులు వేశారు. ఈ వేడుకల్లో చిన్నారుల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఏవో దానియల్‌రాజు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



రోలుగుంట కళాశాలలో రంగవల్లులతో సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతున్న విద్యార్థినులు, ప్రిన్సిపాల్



కె.జె.పురం ఎంపీపీ పాఠశాలలో పొంగలి వండుతున్న దృశ్యం

నాతవరం: స్థానిక హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు కాశపు శివరాంప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. ఆటలు,పాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. ఈకార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పైల రామలక్ష్మి పాల్గొన్నారు.

చోడవరం రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి సెలవులు గురువారం నుంచి ప్రారంభకానుండడంతో బుధవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. సంస్కృతీ సంప్రదాయాలను చాటి చెప్పేరీతిలో ఉత్సవాలు జరిపారు. మండలంలోని గాంధీగ్రామం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సంక్రాంతి సందడి నెలకొంది.

బుచ్చెయ్యపేట: మండలంలోని పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. బుచ్చెయ్యపేట, మేజర్ పంచాయతీ వడ్డాది, సీతయ్యపేట,రాజాం,పోలేపల్లి,గున్నెంపూడి,దిబ్బిడి,పేట తదితర గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులు సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలు ధరించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులు,గొబ్బెమ్మలతో పాఠశాల సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.



కొంతలంలో తోడపెద్దు ఊరేగింపు

రోలుగుంట: మండలంలోని పలు విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కొంతలం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బి.వి.రమణ, బుడ్డిగ అప్పారావు విద్యార్థులతో కలసి భోగీమంట వేశారు. విద్యార్థులు గ్రామ వీధుల్లో భజనలు చేస్తూ సంకీర్తనలు ఆలపించారు. తోడపెద్దును ఊరేగించారు. స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు రంగువల్లుల పోటీ నిర్వహించి, బహుమతులు అందజేశారు. రోలుగుంట, కొమరవోలు,కుసుర్లపూడి తదితర పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

మాడుగుల రూరల్: మండలంలోని పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కేజే పురం జిల్లా పరిషత్ హైస్కూలులో హెచ్‌ఎం వి. దాసు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. భోగి మంట వేసి సందడి చేశారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో హెచ్‌ఎం కె.బంగారయ్య ఆధ్వర్యంలో పొంగలి వండించారు. వీరవల్లి, జి.అగ్రహారం, వీరనారాయణం, గాదిరాయి, కింతలి, తదితర పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

మాడుగుల: స్థానిక గెడ్డ బడిలో బుధవారం ముందస్తుగా విద్యార్థులు సంక్రాంతి సంబరాలతో పాటు వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వి.కొండాజీ హెచ్‌ఎం సూర్యనారాయణ, వాసవీక్లబ్ అధ్యక్షుడు బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి: స్థానిక ఓ ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జె.రమణాజీ, మేనేజింగ్ డైరెక్టర్లు పెద్దాడ వెంకటరమణ, వేచలపు అప్పలనాయుడు, ప్రిన్సిపాల్ బి.ఎస్. సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు: చౌడువాడ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిగాయి. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దీవి అప్పలకొండ(దత్తు), వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, వారాధి అప్పారావు, ఆకుల సాయి ప్రసాద్, చల్లా సురేష్ పాల్గొన్నారు.



కె.జె.పురం హైస్కూలులో భోగిమంట వేస్తున్న విద్యార్థులు



బుచ్చెయ్యపేట పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు



దేవరాపల్లిలోని ప్రైవేట్ పాఠశాలలో భోగి మంట వద్ద సందడి చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



చౌడువాడ పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీరాజు

సీఎం జగన్‌కు ఎనలేని ఆదరణ



ప్రభుత్వ పథకాల గురించి లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే గణేష్



హైస్కూల్‌లో నాడు-నేడు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

- నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

గొలుగొండ: మూడున్నర సంవత్సరాల్లో 98 శాతం హామీలు అమలు చేయడం వల్లే ప్రజల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఎనలేని ఆదరణ ఉందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. చీడిగుమ్మలలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే కొలమానంగా పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని చెప్పారు. గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ వల్ల స్థానికంగా సమస్యలు పరిష్కారమవుతున్నాని తెలిపారు. వైఎస్సార్‌సీపీకి ప్రజలందరూ మళ్లీ మద్దతు తెలపాలని కోరారు. స్థానికంగా ఉన్న కనకదుర్గ ఆలయంలో ఎమ్మెల్యే గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయించాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్‌యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, మహిళావిభాగం అధ్యక్షురాలు లోచల సుజాత, స్థానిక సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, చీడిగుమ్మ ల పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి రామకృష్ణ, మాజీ చైర్మన్ కసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

గొలుగొండ: మండలంలోని చీడిగుమ్మలలో రూ. 1.30కోట్లతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం ప్రారంభించారు. చీడిగుమ్మల జిల్లా పరిషత్ హైస్కూలో నాడు-నేడు పథకం ద్వారా రూ.70 లక్షలతో చేపట్టిన పనులు, ప్రాథమిక పాఠశాలలో రూ.20 లక్షలతో నిర్మించిన అదనపు భవనాలు, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్‌యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ ప్రసాద్, హైస్కూల్ హెచ్‌ఎం గండేపల్లి నాగేంద్ర,స్కూల్ కమిటీ చైర్మన్ నాయుడు, సర్పంచ్ కె.చిన్నబ్బాయి, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, తహసీల్దార్ ఆనందరావు, ఎంపీడీవో డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గృహ సారథులను వెంటనే నియమించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం: సచివాలయాల పరిధిలో గృహసారథులను వెంటనే నియమించాలని కన్వీనర్లకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గపరిధిలో ఉన్న కన్వీనర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలోగా గృహ సారథుల నియామకాలు పూర్తి చేయాలన్నారు.అర్హులందరికీ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు,పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ : ఏపీఈపీడీసీఎల్ (విద్యుత్‌శాఖ) ఉద్యోగుల అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఓటమి భయంతోనే టీడీపీ పొత్తులు'

మాకవరపాలెం: ఎన్నికలకు ఒంటరిగా వెళితే గెలవలేమన్న భయంతోనే టీడీపీ పొత్తులు పెట్టుకుంటోందని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ విమర్శించారు. వజ్రగడలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు చేసిన ఆరోపణలను బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఖండించారు. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ఒంటరిగానే పోటీచేస్తుందన్నారు. రైతుల మేలుకోరి తమ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేసే ముందు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలుఅందుతున్నాయా? లేదా?అని అడిగితే ప్రజలేసమాధానం చెబుతారన్నారు.

అర్హులందరికీ పథకాలు

- ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



పోలేపల్లిలో సమస్యలు వింటున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. పోలేపల్లిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలేపల్లిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో కొత్తగా మంచినీటి ట్యాంక్‌తో పాటు ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పథకాలు సక్రమంగా అందుతున్నట్టు ఈ సందర్భంగా గ్రామస్తులు చెప్పారు. మెయిన్ రోడ్డుతో పాటు పలు వీధుల్లో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలన్నారు. శ్మశాన వాటికకు సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని, గ్రామంలో గల ప్రభుత్వ భూమిలో 70 మందికి ఇళ్ల పట్టాలు,ఇళ్లు మంజూరు చేయాలని పలువురు కోరారు. 85 సంవత్సరాలున్న తనకు పింఛను వస్తోందని, వందేళ్లు నిండిన తన తల్లి సన్యాసమ్మ పింఛన్ మంజూరు చేయాలని పర్రె పల్లెమ్మ ధర్మశ్రీ అనే వృద్ధురాలు కోరగా, వెంటనే పింఛన్ అందేలా చూడాలని ఎంపీడీవో సువర్ణరాజుకు విప్ ధర్మశ్రీ సూచించారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు,సర్పంచ్ సీతా పైడినాయుడు,ఎంపీటీసీ సీతా వరలక్ష్మి , నాయకులు సీతా సన్యాసినాయుడు,మురళి,పర్రే శివ, కృష్ణ తదితర్లు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి

- ఎంపీపీ లక్ష్మణమూర్తి

నాతవరం: రాజకీయాలకు అతీతంగా మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు ఎంపీపీ లక్ష్మణమూర్తి తెలిపారు. ఆయన అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ శాఖ అధికారుల తీరుపై మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. మండల సమావేశానికి వస్తే చేసిన తప్పులపై ప్రశ్నిస్తామని వ్యవసాయాధికారి శైలజ హాజరుకాలేదని ఆరోపించారు. శైజల వ్యవహారంపై మండల సమావేశంలో తీర్మానం చేసి కలెక్టర్‌కు నివేదించాలన్నారు. ధాన్యంకొనుగోలు, రైతుల సమస్యలను వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్దామంటే ఆమె ఎప్పుడూ అందుబాటులో ఉండడం లేదని వ్యవసాయ సలహామండలి చైర్మన్ శెట్టి నూకరాజు ఎస్.బి.పట్నం సర్పంచ్ ఎల్.సత్యనారాయణ, గొలుగొండపేట ఎంపీటీసీ తమరాన సత్యనారాయణ, గన్నవరం పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్నలేఅవుట్లలో 750 కిపైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని, మార్చి 22న గృహప్రవేశాలు నిర్వహిస్తామని హౌసింగ్ జేఈ జోగారావు తెలిపారు. ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు మొదటి విడతగా రూ.10కోట్లు, రెండోవిడత కింద రూ.17 కోట్లు మంజూరైనట్టు చెప్పారు.పరిష్కరించిన సమస్యలను ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు సభలో తెలిపారు.జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, తహసీల్దార్ పి.కనకారావు, వైస్ఎంపీపీ పైలసునీల్, మైనం శ్రీనా గగోపి, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సూజాత, ఉద్యానవనఅధికారిసుదర్శన,జేఈలురాజేష్‌శ్యామ్‌కుమార్,వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

కేజే పురంలో డ్రోన్ సర్వే ప్రారంభం

మాడుగుల రూరల్: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా కేజే పురంలో బుధవారం డ్రోన్ సర్వేను గ్రామ సర్పంచ్ జామి రమణబాబు ప్రారంభించారు. ఈ రెవెన్యూ పరిధిలో 1850 ఎకరాలకు సంబంధించి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జ్ కాళ్ల రాము, విఆర్‌వోలు కాళింగ పెదబాబు, నాగప్పారావు, సర్వేయర్లు రాజేష్, తనుజా తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

అనకాపల్లి జిల్లా, బుచ్చియ్యపేట మండలం, వడ్డాది గ్రామం కాపురస్తులు సుంకర గణేష్ S/o. మాధవ్ మరియు సుంకర రామలక్ష్మి (భర్త మాధవ్) ఇచ్చిన బోగట్టా పైన ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయడమైనది.

నా క్లయింటు అయిన సుంకర గణేష్ S/o. మాధవ్ మరియు సుంకర రామలక్ష్మి భర్త మాధవ్ వారి పూర్వీకుల నుండి అనగా వారసత్వంగా కీ॥శే॥ సుంకర రాజు మరియు సత్యవతి గారి వారసులై యున్నందున వారి ద్వారా సంక్రమించిన యీ దిగువ ఉదహరించిన షెడ్యూలు భూములు కుటుంబ సభ్యులందరకూ అనగా సుంకర వెంకటప్పయ్య, మాధవ్, వి.వరలక్ష్మి వారసులై యున్నందున వారికి ఈ దిగువ షెడ్యూలులో ఉదహరించిన భూములు ఉమ్మడి ఆస్తులై యున్నందున ఇంకా పంపకములు జరగలేనందున యీ ఆస్థులు పైన ఎటువంటి అన్యాక్రాంతములు, లావాదేవీలు ఇతర ఏ వ్యవహారములు జరిపినా నా క్లయింటును బంధింప తగవు. సదరు వ్యవహారములు ఏమియూ చెల్లనేరవు. ఈ షెడ్యూలులో ఉదహరించిన భూములు ఎటువంటి అమ్మకాలు, కొనుగోల్లు జరుపకుండా ఉండు నిమిత్తం యావన్మందికి తెలియజేయు నిమిత్తం ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయడమైనది.

షెడ్యూలు

అనకాపల్లి జిల్లా, బుచ్చియ్యపేట మండలం, వడ్డాది గ్రామ రెవెన్యూలో చేరిన 1) సర్వే నెం. 62-5 నందు గల య.0.82 సెంట్లు 2) సర్వే నెం. 62-2 నందు గల య. 0.74 సెంట్లు, 3) సర్వే నెం. 225 నందు గల య. 0.42 సెంట్లు, 4) సర్వే నెం. 225 నందు గల య. 0.67 సెంట్లు, 5) సర్వే నెం. 225-1, 225-2, 277-5, 277-7, 226, 276 నందు గల య. 3.70 సెంట్లు, 6) సర్వే నెం. 227 నందు గల య. 2.35 సెంట్లు వెరశి య. 8.70 సెంట్లు మరియు

బి-షెడ్యూలు

1) అనకాపల్లి జిల్లా, బుచ్చియ్యపేట మండలం, వడ్డాది గ్రామం, చింతల వీధి నందు చేరిన అసిస్మెంటు నెం. 1086 మరియు డోరు నెం. 7/142 గల పెంకుటి ఇల్లు, 2) అనకాపల్లి జిల్లా, బుచ్చియ్యపేట మండలం, వదాది గ్రామం, ఇబిసి కోలనీ వురఫ్ దొర బాబు కోలనీ నందు చేరిన అసిస్మెంటు నెం. 1862 మరియు డోరు నెం. 13/144 గల స్లాబు ఇల్లు.

YEDLA VENKATA RAO, Advocate / Notary
Chodavaram, Cell : **94401 22487**